జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
గురువారం 18 జులై 2024



ఉదయం వేళ కూడా విద్యార్థుల ఆకలి తీర్చాలని, రుచికరమైన ఆహారం అందించి వారిని ఇష్టంగా పాఠశాలల రప్పించాలని, ఫలితంగా హాజరుశాతం కూడా పెరుగుతుందని గత కేసీఆర్ ప్రభుత్వం భావించింది.



# సీఎం బ్రేక్ ఫాస్ట్‌కు మంగళం ?

- గత కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన పథకానికి విశేష ఆదరణ
- మండలానికి ఒక పాఠశాల చొప్పున 23 స్కూళ్లలో అమలైన స్కీం
- ఇప్పుడు బిల్లులు నిలిపేసి పథకాన్ని అటకెక్కించిన రేవంత్ సర్కారు
- జిల్లాలో వంట కార్మికులకు ఇప్పటికే రూ.20 లక్షల బిల్లుల బకాయి
- సొంత ఖర్చులతో నెట్టుకొచ్చిన టీచర్లు, వర్కర్లకూ అందని బిల్లులు
- 'సీఎం బ్రేక్ ఫాస్ట్' పథకాన్ని నడవడం లేదంటున్న అధికారులు
- మళ్లీ ఉదయాన్నే ఖాళీ కడుపులతో పాఠశాలకు వస్తున్న విద్యార్థులు
- అమలులో ఉన్న పథకాన్ని విస్తరించాల్సిందిపోయి.. మొత్తానికి ఎత్తేసిన కొత్త సర్కారు



**భద్రాద్రి కొత్తగూడెం,**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో చాలామంది ఉదయాన్నే స్కూలుకు వచ్చే సమయంలో ఇంట్లో అల్పాహారం ఏమీ తినకుండానే బయలుదేరుతున్నారు. టెన్త్ విద్యార్థులైతే ప్రత్యేక తరగతుల కోసం మరికొంతముందుగానే బయలుదేరి వచ్చేవస్తున్నారు. ఈ క్రమంలో కొందరు విద్యార్థులు ప్రార్థన సమయంలో కళ్ల తిరిగి కిందపడిపోవడం, మరికొందరు క్లాసుల మధ్యలోనే నీరసించిపోవడం వంటి ఘటనలు జరిగేవి. దీంతో ఉదయం వేళ కూడా విద్యార్థుల ఆకలి తీర్చాలని, రుచికరమైన ఆహారం అందించి వారిని ఇష్టంగా పాఠశాలల రప్పించాలని, ఫలితంగా హాజరుశాతం కూడా పెరుగుతుందని గత కేసీఆర్ ప్రభుత్వం భావించింది. ఇందుకోసం 2023 అక్టోబర్ 6న అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 'సీఎం బ్రేక్ ఫాస్ట్' పథకానికి శ్రీకారం చుట్టింది. తొలుత - మిగతా7లో



# తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద

## 25 గేట్ల ద్వారా నీటి విడుదల

6

# డిఎస్సి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన చర్యలు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



3

## గంగారంలో మధు బాబు సహకారంతో పారిశుధ్య పనులు.



సత్తుపల్లి జులై17 ప్రజా జ్యోతి ఆర్. సి : మండల పరిధి లోని గంగారం గ్రామంలో దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పారి శుధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కామాక్షి గుడి, తూర్పు బజార్ లో పారిశుధ్య పనులను ప్రారంభించారు. డ్రైనేజీల్లో పూడికతీత, పిచ్చి మొక్కలు తొలగించడం, బ్లీచింగ్ చల్లించడం వం టి కార్యక్రమాలను చేపట్టినారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు అనారోగ్య భారీన పడకుండా గ్రామ సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడు తున్నట్టు వారు తెలిపారు. ప్రజల కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ప్రజలకు సూచించారు. గంగారం గ్రామ ప్రజలకు సేవ చేయుటకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నారావు, కావెటి అప్పారావు, జల్లిపల్లి వాసు, కోటమర్తి జవహర్లాల్, రమేష్, రాంబాబు, బత్తుల కోటయ్య బెజవాడ శ్రీను కొండపల్లి మహేష్, చిన్ని త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల, ఉత్తమ్ లకు మువ్వా ఆహ్వానం.





సత్తుపల్లి జులై17 ప్రజా జ్యోతి ఆర్. సి : మాజీ డిసిసిబి చైర్మన్ విజయబాబుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కటం తో ఈనెల 21 తేదీన ఉదయం 9 గంటలకు బంజారాహిల్స్ లో ప్రమాణ స్వీకారం మహొత్సవం ఉన్నందువల్ల తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ కుమార్ రెడ్డికి బుధవారం ఆయన హైదరాబాదులోని తమ కార్యాలయానికి స్వయంగా వెళ్లి తన ప్రమాణ స్వీకార మహొత్సవానికి రావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చైర్మన్ పదవి రావడం తో మరింత బాధ్యతను పెంచిందని ప్రజలకు సేవ చేసేందుకు మంచి అవకాశం దొరికిందని అన్నారు. చైర్మన్ పదవి కి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గృహ నిర్మాణ, ఆర్థిక శాఖ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# ఐ యన్ టీ యు సీ జిల్లా కమిటీ సమావేశం

### కొండా పద్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా నియామకం
### జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ గా వీసరి అంజయ్య నియామకం




ఖమ్మం టౌన్, జూలై 17 ప్రజా జ్యోతి: సంజీవ్ రెడ్డి భవన్ లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో బుదవారం ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త సీత రాములు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ ని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తలకు జిల్లా కమిటీ అండగా ఉంటుంది. యూనియన్ లో సమూచిత స్థానం కల్పిస్తుందని వారం రోజులో కమిటీని ఏర్పాటు చేసి, మండల కమిటీలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఐ యన్ టీ యు సీ కార్యకర్తలు ఎవ్వరు గొడవలకు పోవద్దని, సీతారాములు ఏర్పాటు చేసిన కమిటీనే అమలు అవుతుందన్నారు. తరువాత మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండా పద్మ కు నియామాక పత్రం అందజేశారు. అలాగే జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ (సోషల్ మీడియా ) గా వీసరి అంజయ్యకు నియామక పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యమ్. డి. వై. పాషా, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, గజ్జి సూర్య నారాయణ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు పద్మ, భవాని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్సులు, పోతగాని రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు.

### అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు ... ఆర్ ఎం.



సత్తుపల్లి జులై17 ప్రజా జ్యోతి ఆర్. సి.: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సరిరామ్ అన్నారు. బుధవారం ఆయన సత్తుపల్లి ఆర్టీసీ డిపోను సందర్శించారు,ఈ సందర్భంగా లక్షే లక్ష్యంలో భాగంగా డిపోలో ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన, అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక దోహదానికి ఉపయోగపడతాయని, శరీర ఒత్తిడిలో ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. సత్తుపల్లి డిపోలో ప్రయాణికులకు ఇబ్బంది కలగాకుండా ఎక్కువ బస్సులు తిప్పుతున్నామని, మరమ్మత్తులు త్వరలోనే పూర్తి చేస్తామని, 100 మంది బస్ డ్రైవర్ల కొరత ఉన్న బస్సులు సక్రమంగా నడిపిస్తున్నామని అన్నారు. అరుణాచలం గిరి ప్రదర్శనకు వెళ్లే భక్తులుకు ఖమ్మం, భద్రాచలం నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశామని ప్రయాణికులు, భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీ లాభాల బాటలో వచ్చేందుకు సహకరించాలన్నారు. ఖమ్మం రీజియన్ లో ముత్యాల తలంబ్రాలు అత్యధికంగా బుకింగ్ చేసిన సత్తుపల్లి ఓ బి కెన్నెర ఆనందరావును, సునీత లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా కల్లూరు పెనుబల్లి బస్టాండ్లను పరిశీలించామన్నారు. ఆయన వెంట డిపో మేనేజర్ యు .రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, అసిస్టెంట్ ఇంజనీర్ సాహితి, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మున్నీర్ ర పాషా, ఏ డి సీలు, సూపర్వైజర్ లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి వ్యక్తి మృతి



కారేపల్లి జులై 17 ప్రజా జ్యోతి: వైద్యం వికటించడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి లో చోటు చేసుకుంది.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం మాణిక్యారం కు చెందిన రేపాకుల లాలయ్య(55) భార్య వీరమ్మ తో ఖమ్మంలో అపార్ట్మెంట్లో వాచ్ మెన్ గా పనిచేస్తున్నారు.కాలికి పుండ్లు అయి అవి మానకపోవడంతో చూపించుకుందామని కారేపల్లి మండల కేంద్రం లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వచ్చారు.లాలయ్యను పరీక్షించిన డాక్టర్ ఎస్ .రాఘవులు రెండు ఇంజక్షన్లు వేశాడు.ఇంజక్షన్ వేసిన వెంటనే తల తిరుగుతుందని, నరాలు గుంజుతున్నాయని మృతుడు తెలిపారు.అదే క్రమంలో శరీరం కూడ కలర్ మారుతూ, నోటి వెంట నురగలు రావడంతో, వెంటనే ఆ వైద్యుడు మరో మూడు ఇంజక్షన్లు వేశారు.అయినా ఫలితం లేకపోవడంతో ఆసుపత్రిలోనే మృతి చెందాడు. మృతునికి భార్య వీరమ్మ , కుమార్తె నవ్య ఉన్నారు .వైద్యం వికటించటంతోనే లాలయ్య మృతి చెందాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆందోళనకు దిగారు.రోగికి ముందస్తు పరీక్షలు నిర్వహించకుండానే ఇంజక్షన్ వేయటంతో అవి వికటించినట్లు మృతిని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.కాగా ఈ విషయమై డాక్టర్ రాఘవులును వివరణ కోరగా గతంలో తన వద్దకు వైద్యానికి వచ్చేవాడని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చిన తరువాత ఆయాసం వస్తున్న క్రమంలో డెకడ్రాన్, సెఫిగ్జిమ్ ఇంజక్షన్లు వేశానని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆరోపణలో వాస్తవం లేదని, అతనికి కార్డియాక్ అరెస్ట్ అయి ఉంటుందని తాను భావిస్తున్నట్టు తెలిపారు.ఈ విషయమై కారేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

# హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణను సన్మానించిన భాస్కర రావు, నాగన్న..

తల్లాడ, జులై 17 ( ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా బుధవారం హైదరాబాదులో పదవీ బాధ్యతలు స్వీకరించిన వైరాకు చెందిన నాయుడు సత్యనారాయణను తల్లాడ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కర రావు, వేమిశెట్టి నాగేశ్వరరావు(నాగన్న), ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ను వారు పూలమాలలు, శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా పదవులు వరిసాయని తెలిపారు. తమకు నాయుడు సత్యనారాయణ స్నేహపూర్వకంగా కలిసి ఉండటంతో శుభాకాంక్షలు తెలియజేసేందుకు వెళ్లినట్లు




వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# డిఎస్సి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన చర్యలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిది, జూలై 17 ప్రజా జ్యోతి: కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డిఎస్సి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మరియు 2:00 నుండి 05:00 వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు



తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో శ్రీ సాయి సత్య వ్రతం



ఖమ్మం టౌన్, జూలై 17 ప్రజా జ్యోతి: గాంధీచౌక్ శ్రీ వర ప్రధాత షిర్డీసాయి మందిరంలో తొలి ఏకాదశి" పర్వదినము సందర్భంగా శ్రీ సాయినాధునికి చందనం (గంధం)తో "అభిషేకం మరియు శ్రీ సాయి సత్య వ్రతం ను నిర్వహించారు . అనేకమంది సాయి మాలధరించిన బాబా భక్తులు దంపతులతో పాల్గొని విజయవంతం చేశారు . శ్రీ సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు , సత్సంగ సేవారత్న శ్రీశ్రీశ్రీ ప్రభోదానంద డా. జి. వీరభద్రం గురువు చే "సత్సంగం" . అనంతరం సాయి హారతులు , నీరాజన మంత్రపుష్పము , చతుర్వేదస్వస్తి , పవళింపుసేవ చేశారు . ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు , పొట్టి ప్రసాద్ , కాకరపర్తి సూరి , భజన నాగేశ్వరరావు మరియు సాయినాధుని భక్తులు , సభ్యులు పాల్గొన్నారు.

# రైతు ర్యాలీని జయప్రదం చేయండి...ఎంఎల్ఏ.



సత్తుపల్లి జులై17 ప్రజా జ్యోతి ఆర్.సి. : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా గురువారం రైతుల ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకానికి రైతులందరూ కాంగ్రెస్ కార్యకర్తలందరూ హాజరై విజయవంతం చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.సాయంత్రం 04:00 పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి కొత్తూరు రైతు వేదిక వరకు ర్యాలీ ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన డాక్టర్.. మట్టా.



సత్తుపల్లి జులై17 ప్రజా జ్యోతి ఆర్. సి : పట్టణంలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం తనిఖీ నిర్వహించారు. వంట గదిలోకి వెళ్ళి భోజనాన్ని, పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అన్నారువెంట కాం గ్రెస్ నాయకులు కమల్ పాషా,ఆనంద్,సారథి రెడ్డి విద్యార్థులు వున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి అప్పగింత



బోనకల్, జులై 17, ప్రజాజ్యోతి:మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ గల సెల్ ఫోన్ ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా,స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది.సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన ఫోన్‌ను గుర్తించి బుధవారం బాధితునికి ఎస్సై మధుబాబు సెల్ ఫోన్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని,దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా ఎవరికైనా మొబైల్‌ఫోన్‌లు,ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని,అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు.తాను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు,హెడ్ కానిస్టేబుల్ ఆనంద్,కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ ఘనత కాంగ్రెస్ దే

## పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర ప్రకాష్



కారేపల్లి జులై 17 ప్రజా జ్యోతి: రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం వరకు రైతుల ఖాతాలో లక్ష రూపాయలు జమ అవుతాయని తెలిపారు. మండలంలో రుణమాఫీ అయ్యే రైతులందరూ రొట్టె మాకు రేవు రైతు వేదిక వద్దకు రావాలని, ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని రైతులంతా విజయవంతం చేయాలని చంద్ర ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ పాల్గొన్నారు.

## ఎస్సై కొండలరావుకు సన్మానం చేసిన ముస్లిం కమిటీ సభ్యులు ..




తల్లాడ, జులై 17 (ప్రజా జ్యోతి న్యూస్):మొహర్రం పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి తల్లాడలో జరిగే వేడుకలకు తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలకు స్థానిక ఎస్సైలు హాజరు కావడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఎస్సై కొండలరావు వారితో కలిసి అసైదుల్లా నినాదాలతో నృత్యాలు చేశారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు హెూమ గుండం చుట్టూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సాంప్రదాయం ప్రకారం డాన్సులు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైను ముస్లిం సోదరులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈనెల 18వ తేదీన వేడుకలు ముగింపు కార్యక్రమం భారీగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్, కమిటీ సభ్యులు షేక్ మహారాజ్, బడే మియా, నన్నేసా, బారేల్లి, బాబు, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోహరం పండుగ



ఖమ్మం టౌన్, జూలై 17 ప్రజా జ్యోతి: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కులమతలకి అతీతంగా మోహరం పండుగను మొహారం కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. అన్ని వీధుల్లో పిరీలని ఊరేగింపుగా చేసి భక్తులు పూజలని అందజేశారు . ఈ మొహారం లో లాల్ సాహెబ్ పిరికి భక్తులు అందరూ పూజలు నిర్వచించారు . ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మొహారం కమిటీ అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో మొహారం కమిటీ సభ్యులు షేక్ రంజాన్ , షేక్ హుస్సేన్ , షేక్ జానీ , షేక్ లాల్ సైదులు , షేక్ మదర్ , షేక్ బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు సత్యనారాయణకి అభినంధనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం టౌన్, జూలై 17 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ గా హైదరాబాద్ లో ఆర్.టీ.సి క్రాస్ రోడ్లో హస్తకళ భవన్ లో భాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యనారాయణని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసి, పూల మొక్కను బహుకరించారు. వీరితో పాటు అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోడేం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావీద్ పాల్గొన్నారు.

# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన

కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ

పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన



కూసుమంచి జులై 17 ప్రజా జ్యోతి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# కారంచేడు నరమేధానికి నేటికీ 39 ఏళ్లు



ఖమ్మం టౌన్, జూలై 17 ప్రజా జ్యోతి: ఖానాపురం హవేలీ మాల గుతపదెబ్బ రాష్ట్ర నాయకులు దారా వెంకయ్య అధ్యక్షతన ఖానాపురం అంబేద్కర్ సెంటర్ నందు కారంచెడు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకంటి రాంబాబు మాట్లాడుతూ అధికారం, ధన, కుల అహంకారంతో కారం చెడులో సృష్టించిన నరమేధం 8 మంది దళిత బిడ్డలను పొట్టన పెట్టుకున్నది. ప్రపంచమే ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచిన ఘటన అది. ఒక మనిషిని మరో మనిషి ఏ కారణం లేకుండా తక్కువ కులము అనే ఒకే ఒక కారణంగా ఆనాటి ముఖ్యమంత్రి వియ్యంకుడు చెంచు రామయ్య ఆధ్వర్యంలో కమ్మలంతా పథకం ప్రకారం దళితుల పల్లెపై పడి విచక్షణారహితంగా కత్తులతో గుడ్డలతో నరుక్కుంటూ డాక్టర్లతో తొక్కించుకుంటూ మహిళలను మానభంగం చేస్తూ సృష్టించిన నరమేధం నేటికీ కళ్ళముందే ఈ దేశ ప్రజలకు కనపడుతుంది. అంతటి దుర్మార్గమైన ఆ జాతి ని ఈ దేశంలోని దళితులు మేధావులు అభ్యుదయవాదులు నడిరోడ్డుపై నిలదీసిన రోజులవి కారంచేడు ఘటన తర్వాత ఈ దేశంలో కులం అనే సమస్య ఎజెండాగా వచ్చినది. అన్ని సమస్యలకు అగ్రకుల రాజకీయ ఆధిపత్యం కారణమని గుంతెత్తి అరిసిన సందర్భం అది. అంతటి దుర్మార్గమైన అగ్రకుల ఆధిపత్యాన్ని రాజకీయ సమాధి చేయకుండా దళిత బహుజన జాతులకు విముక్తి ఉండదని కారం చెడు తర్వాత ఎన్నో సంఘటనలు గుర్తు చేస్తూనే ఉన్నాయి అని అన్నారు. ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ చాటి మనిషిని కనికరం లేకుండా రక్తపాతాన్ని సృష్టించటం బాధాకరమని జులై 17 దళితులకు బ్లాక్ డే అని వారి ఆశయం సాధించడం అంటే దళిత బహుజన జాతులు రాజ్యాధికారాన్ని చేతికించుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డక్కలి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆందోని సురేష్, కొంగర శ్రీను, కల్లేపల్లి గోపాల్, దుర్గారావు, ఒడిగే బబ్లు, కవిత, కల్పనా, నాగమణి తదిరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని హర్షిస్తూ నేడు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి



కూసుమంచి జులై 17 ప్రజా జ్యోతి : ఈ నెల 18వ తేదీన అనగా గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్టు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యాడ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో లబ్దిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లస్థలాలు ఇవ్వాలి

## జర్నలిస్టులు ఆందోళన చెందవద్దు టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్)

ఖమ్మం టౌన్, జూలై 17 ప్రజా జ్యోతి: ఖమ్మంలో అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇండ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొనడం జరిగినందున అర్హులైన జర్నలిస్టులు అందరికి తప్పకుండా ఇండ్లస్థలాలు లభిస్తాయనిప్రభుత్వం ప్రస్తుతం కేటాయించిన 23 ఎకరాల భూమిని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇప్పిస్తామన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకుని అక్రెడిషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీలో 11 వందల రూపాయల సభ్యత్వం చెల్లించి సభ్యత్వం తీసుకోగలరు.సొసైటీ నిబంధనల ను జర్నలిస్టులు అనుసరించాల్సి ఉంటుందన్నారు.కొందరు కావాలని రకరకాల తప్పుడు ప్రచారాలు చేస్తున్నందున వాటిని పరిగణలోకి తీసుకోవద్దని తెలియజేస్తున్నామన్నారు. నిబంధనల ప్రకారమే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతోంది కావాలని కొందరు వ్యక్తులు అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ప్రూ నగర్ లోని పాత సీపీఐ పార్టీ కార్యాలయం బిల్డింగ్ లోని 4వ ఫ్లోర్ లో ఉన్న హౌజింగ్ సొసైటీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందన్నారు.జర్నలిస్టులు అక్కడికి వెళ్లి సభ్యత్వం తీసుకోగలరని పేర్కొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు**

**రైతు నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం**

**రైతులు ఘనంగా సంబరాలు జరుపుకోవాలి**



మధిర జులై 17 ప్రజా జ్యోతి : చెప్పిన సమయం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు అన్నారు. రైతు రుణమాఫీ ప్రకటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది అని తెలిపారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగా చెప్పిన దాని కంటే ముందే రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు కానీ చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు అని అన్నారు. రైతు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కష్టమైనా రుణమాఫీ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు అని అన్నారు. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని భరోసా ఇచ్చి రుణ మాఫీ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు అనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతు పక్షపాతి అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు సంబరాలు చేసుకోవాలని ఆయన తెలిపారు

# 50 ఏళ్లుగా స్మశాన వాటిక లేక అవస్థలు పడుతున్న దళితులు



కల్లూరు జూలై 17(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కప్పల బంధం గ్రామపంచాయతీలో దళితులు (మాలపల్లి) గత 50 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు కి వినతి పత్రాన్ని అందజేసిన కప్పల బంధం గ్రామస్తులు బీరవల్లి మాధవ్ మాజీ ఆర్ సి ఓ మేకతోటి పుల్లయ్య అందించారు.వారు విలేకరులతో మాట్లాడుతూ కప్పల బంధం గ్రామంలోని దళిత కాలనీలో ఎవరైనా అకాల మరణం చెందితే వారి పొలాలలో దహన సంస్కారాలు చేయాల్సి వస్తుందని భూములేని పేదలు ఎంతో మంది ఉన్నారని ఇట్టి విషయాన్ని మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.సానుకూలంగా స్పందించారని కప్పల బంధం గ్రామపంచాయతీ అభివృద్ధికై అన్నివేళలా కృషి చేస్తామని అన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి

## విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్



బోనకల్,జులై 17, ప్రజా జ్యోతి: జనసేనా క్రియాశీలక సభ్యత్వం మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోందని నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్ అన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతి జనసైనికుడి కుటుంబానికి భరోసా కల్పించాలనే దృఢ సంకల్పంతో జనసేనపార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకురావడం జరిగిందని అన్నారు.గత మూడు దశలుగా ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది జనసైనికుల కుటుంబాలు లబ్దిపొందిన విషయం తెలిపారు.ఈనెల 18 నుండి 28 వరకు జరిగే నాలుగవ దశ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రూ.500 లతో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాదం జరిగి గాయపడిన వారికి రూ.50000 వరకు ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుల కుటుంబానికి ఐదు లక్షలు ప్రమాదభీమా వర్తిస్తుందని తెలిపారు.మధిర నియోజకవర్గ జనసైనికులు పార్టీసానుభూతిపరులు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా సేవలో ఎదగాలి.. పది మందికి సహాయపడాలి- మట్టా





కల్లూరు జూలై 17(ప్రజా జ్యోతి) : ప్రతి వ్యక్తి సమాజానికి ఏదో సేవ చేయాలి ఆ సేవలో భాగంగా ఎదగాలి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. బుధవారం కల్లూరు పట్టణంలోని ఫెడో బేకరీలో కల్లూరు పట్టణ వాసులు యాస శ్రీకాంత్,శీలం విక్కీ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను తెలిపారు.యువత ఆదర్శాలను ముందుండాలని ప్రజాసేవలో భాగమై తమవంతుగా సమాజానికి సేవా దృక్పథంతో ఎదగాలని అన్నారు.అనంతరం పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువురికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,పాప బత్తిని నగేష్,మట్ట రామకృష్ణ,మూకర విజయ రావు,మేకల సాంబశివరావు, శీలం అప్పి రెడ్డి,ఊళ్ళ కృష్ణ, బొల్లం ఉపేందర్ రవి నాగేశ్వరరావు దుర్గారావు తిరుపతిరావు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటిన స్నేహబంధం



మేమున్నామంటూ అండగా
నిలిచి ఆర్థిక సహాయం చేసిన మిత్రులు

బోనకల్,జూలై 17, ప్రజాజ్యోతి:వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు.ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు కే.వాసు కోమాట్లగూడెం చింతకాని మండలంలో నివాసం ఉంటున్నాడు.వాసు అతని కుమార్తె అనారోగ్యంతో ఉన్నారన్న విషయం తోటి స్నేహితుడు గమిడి కొండలు యొక్క వాట్స్ ప్ ద్వారా తెలుసుకున్నారు.ప్రస్తుతం అతను ఖమ్మం ఎన్ఎస్పీ కాలువ గట్టుపై చిన్న రేకుల ఇంటిలో గత 15 సంవత్సరాల నుండి అత్యంత గడ్డు పరిస్థితిలో జీవితం కొనసాగిస్తున్నారు.వాసుకి 15 సంవత్సరాల క్రితమే కిడ్నీ ఇన్ఫెక్షన్ రావడంతో హాస్పిటల్ లో వైద్యం చేయించినప్పటికి పరిస్థితి చేయిజారి కిడ్నీని తొలగించడం జరిగింది.తన భాగస్వామికూలీ నాలి చేసి ఇద్దరు పిల్లలు ను చదివిస్తూ జీవనం గడుపుతున్నారు. పాప ప్రస్తుతం బీటెక్ 75శాతం మార్కులతో ఫైనల్ ఇయర్ చదువుతుంది.గత 8నెలలు నుండి లంగ్స్ ఇన్ఫెక్షన్ వచ్చి న్యూమోనియా వ్యాధికి గురై కాలేజీ ఎగ్జామ్స్ ఫీజు 5000 కూడా కట్టలేని దీనస్థితిలో ఇంటివద్దనే ఉంటుంది.ఇంకో 15 రోజులు లో ఫైనల్ ఎగ్జామ్స్ ఉన్నాయి.అతని కుమారుడు కూడా చదువు మధ్యలో మానేసి కుటుంబ పోషణ కోసం పనికి వెళ్తున్నాడు.వాసు అతని భార్యకి అనారోగ్యం,మరో వైపు ఆర్థిక లేమితో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందన్న విషయం తెలిసిన తోటి మిత్రులు చలించిపోయారు.ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు.రావినూతల గ్రామానికి చెందిన స్నేహితులు కూరపాటి సురేష్,బానోతు రమేష్,గమిడి కొండలు,అప్పారావు,మరీదు వేంకటేశ్వర్లు వారికి తోచిన విదంగా ప్రస్తుతానికి సమకూర్చిన 12000/నగదు మొత్తాన్ని మిత్రుడి కుటుంబానికీ అందజేశారు.

మనకు మన ఉపాధ్యాయులు ఎంతో మంచి విలువలతో కూడిన విద్యను బోదించి మన భవిష్యత్తు ఉన్నతి కి తోడ్పాటును అందించారు.అట్టి మంచి మానవత్వంతో కూడిన విలువలతో తోటి మానవునికి మనకు చేతనైన సహాయ,సహకారాలు మానవతా దృక్పథంతో అందిద్దాం మానవ సేవే మాధవ సేవ అనే నానుడిని నిజం చేద్దా మని మిగతా వారి స్నేహితులకు తెలుపుతున్నారు.

## తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద

చర్ల, జూలై 17 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరద వస్తున్నది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 74 మీటర్లుండగా బుధవారం 73.60 మీటర్లకు చేరుకుంది. దీంతో అధికారులు ప్రాజెక్టుకు ఉన్న మొత్తం 25 గేట్లలో 5 గేట్లు పూర్తిగా, 20 గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 70.75 క్యూసెక్కుల నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. వరద ఇంకా వచ్చే అవకాశం ఉందని, సిబ్బందిని అప్రమత్తం చేశామని అధికారులు తెలిపారు.

# ఎర్రగడ్డ మహిళా కార్యదర్శి పై తప్పుడు ఆరోపణలు మానుకోండి

**గత ప్రభుత్వ రాజకీయ పెద్దలే అవినీతిపరులు ప్రతి దాంట్లో కమిషన్లు**

**ఎర్రగడ్డ మాజీ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు ఆరోపణ**



తిరుమలాయపాలెం, జూలై 17, ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రాన్ని పణంగా పెట్టి గ్రామపంచాయతీ గల్లి నుంచి ఢిల్లీ దాకా చర్చగా మారిన గత ప్రభుత్వ హయాంలో, పాలనలో చలామనైన నాయకులు చేసిన తప్పిదాలు అంతా ఇంతా కావు కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థ సిబిఐ పేర్కొన్న అవినీతి చిట్టా ఒక్కొక్కరు చుట్టూ చుట్టుకుంటుంది ఇప్పుడు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలు మండల స్థాయిలో చర్చగా మారింది ఇటీవల ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో తీర్మానాలు లేకుండా వర్కులు కేటాయించారని తప్పుడు ఆరోపణ చేస్తున్న ఎర్రగడ్డ గ్రామపంచాయతీ, గత బిఆర్ఎస్ నాయకులు గురిగింజ కింద నలుపు తెలుసుకోకుండా వేదాలు వల్లించినట్లు ఉందని ఎర్రగడ్డ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు ఆరోపిస్తున్నారు. అదే గ్రామ పంచాయతీ చెందిన గత బి.ఆర్.ఎస్ నాయకుడు మహిళా కార్యదర్శి పై తప్పుడు ఆరోపణ చేయడంతో పాటు ఆమెను మానసికంగా మనోవేదనకు గురిచేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నాడని ఆయన ఆరోపిస్తున్నారు. గత గ్రామపంచాయతీ పాలన బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే కొనసాగిందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలు గ్రామాల్లోని బిఆర్ఎస్ పెద్దలు వారి అడుగుజాడల్లో పనులు చేసుకున్నారని తీర ప్రభుత్వం మారిన తరువాత పంచాయతీ కార్యదర్శులు స్థాన చలనం చేసేటప్పుడు ఆరోపణలు చేయటం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ చలామణి సాగించినటువంటి నాయకులు తీర్మానాలు లేకుండా గ్రామ సభలు లేకుండా వర్కులు కేటాయించారని అదేవిధంగా గ్రామపంచాయతీలో పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణ చేస్తున్నారు. ఒక్క ఆరోపణ నిరూపించిన దేనికైనా సిద్ధమని పంచాయతీ కార్యదర్శి ఆరోపిస్తుంది అదేవిధంగా గ్రామంలోని వివిధ రాజకీయ పెద్దల వద్ద గ్రామాభివృద్ధిపై మంత్రి పొంగులేటి కి వినతి పత్రం ఇవ్వాలని సంతకాలు సేకరించి ఆ సంతకాలు సేకరించిన పత్రాన్ని మహిళా కార్యదర్శి ఆరోపణపై గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం ఎంతవరకు కరెక్ట్ అయిన పద్ధతి అని, తప్పుడు సంతకాలు పెట్టి మహిళా కార్యదర్శి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న గత బి ఆర్ ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సమస్యను విన్నవించి గ్రామపంచాయతీలో జరుగుతున్న వంటి తప్పుడు ఆరోపణ తో పాటు మహిళ పంచాయతీ కార్యదర్శి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని గ్రామంలోని కొందరు పెద్దలు సమావేశం అయ్యి పత్రిక విలేకరులకు తెలియజేశారు.

# లక్షలోపు రుణాలు మాఫీ... రైతుల ఖాతాలో నిధులు జమ

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి**

**రైతు వేదికల వద్ద సందడికి సిద్ధమవుతున్న రైతులు**

**గ్రామాల్లో ఎక్కడచూసినా రుణమాఫీ ముచ్చట్లే**

**మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**



బోనకల్,జూలై 17, ప్రజాజ్యోతి:మాట తప్పేది లేదు.. మడమ తిప్పేదు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ విషయంలో చాటి చెప్పింది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో అది అమలులో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులకు మొదటిగా లక్షలోపు రుణమాఫీ చేస్తు నేరుగా రైతు ఖాతాలోనే జమ జయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.ఇవ్వాళ ఎక్కడ చూసినా రైతున్నలు రుణమాఫీ ముచ్చట్లే కనిపిస్తున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి సారు నాకు రుణమాఫీ చేస్తున్నాడు అంటూ నలుగురు రైతులు కలిసిన చోట మాట్లాడుకుంటున్నారు

.రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే సాధ్యం: కలకోట సొసైటీ ఛైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

రైతును రాజు చేసేదే కాంగ్రెస్సేమండల కాంగ్రెస్ నాయకులు చెబ్రోలు వేంకటేశ్వర్లు పంట పండించడానికి రైతు బ్యాంకు నుంచి తీసుకున్న అప్పును రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామ వరంగల్ డిక్లరేషన్లో మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదిశగా నేడు మొదటిగా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు మండల రైతుల పక్షాన కలకోట సొసైటీ ఛైర్మెన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,మండల కాంగ్రెస్ నాయకులు చెబ్రోలు వేంకటేశ్వర్లులు హృద యపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత పది సంవత్సం ములుగా రుణమాఫీ కాక తీసుకున్న రుణం కట్టలేక కలత చెందు తున్న రైతున్నకు ఇది శుభ పరిణామనీ వారు అన్నారు. కాం గ్రెస్ అంటే రైతు ప్రభుత్వం అని మరో మారు రుజువైందని అన్నారు.



# పేరుకి వంద పడకల ఆసుపత్రి వైద్య పరికరాలు, పూర్తి సిబ్బంది లేని వైనం

**100 పడకల హాస్పిటల్ ని కూసుమంచి తరలించే ఆలోచన ప్రభుత్వం వెంటనే మానుకోవాలి**

**మండల సిపిఎం కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్.**




తిరుమలాయపాలెం, జూలై 17, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పిటల్ పనులు వెంటనే ప్రారంభించాలి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి పూర్తి సేవలను ప్రారంభించాలి, 100 పడకల హాస్పటలను కూసుమంచి తరలించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బుధవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టు 8వ తేదీన తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వంద పడకల హాస్పిటల్ కావాలని సిపిఎం అఖిలపక్షాల ఆధ్వర్యంలో సాగిన పోరాటంలో భాగంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ గా మంజూరు చేయడం జరిగింది కానీ ఇంతవరకు ఆ యొక్క హాస్పటల్లో సరిపడా పరికరాలు గాని ప్రభుత్వ డాక్టర్లు గాని నర్సులు గాని మంజూరు కాలేదు అవి మంజూరు కావాలని అనేక పోరాటాలు నిర్వహిస్తోంది కానీ ఇప్పుడు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ను కూసుమంచి మండల కేంద్రానికి తరలించాలని ఆలోచనలో ప్రభుత్వం చేస్తుంది ఇది తిరుమలాయపాలెం మండల ప్రజలకు తీరని అన్యాయమని ఈ యొక్క ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జీవో నెంబర్ ఆర్ టి నెంబర్ 440 ప్రకారం 26 కోట్ల రూపాయలు ఆ యొక్క ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోగా మంజూరైనటువంటి హాస్పటల్ను కూసుమంచి తరలించాలని ఆలోచన చేయటం దుర్మార్గమని ఇక్కడ ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని పోరాటం చేస్తుంటే ఇప్పుడు జరిగే కౌన్సిలింగ్లో తిరుమలయపాలెం మండల కేంద్రం ఆప్షన్లో పెట్టకుండా కాళీ పోస్టులు భర్తీ చేయకుండా జిల్లాలో వేరే హాస్పిటల్స్ ఆప్షన్లోకి పడుతున్నాయి తప్ప డాక్టర్ పోస్టుల కోసం ఈ ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం అన్యాయమని ఇప్పటికైనా మన నియోజకవర్గ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకొని 100 పడకల హాస్పటల్గా మార్చి సౌకర్యాలు ఏర్పడే విధంగా చర్య తీసుకోవాలని చెప్పి ఆయన కోరారు ఖమ్మం జిల్లాలో అత్యంత కరువు మండలమైన తిరుమలాయపాలెం మండల కేంద్రం అభివృద్ధికి విషయంలో ఇప్పటికే ఎనకబడి ఉన్న సంగతి అందరికి తెలిసిందే అందుకోసం మండల కేంద్రంలో అభివృద్ధి కోసం మంత్రివర్యులు చొరవ తీసుకొని మండల కేంద్ర అభివృద్ధి కోసం సహకరించాలని చెప్పి ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొలిచలం స్వామి, మద్దినేని శ్రీనివాస్, ఇప్పల నవీన్ కుమార్, కల్వకుంట్ల ప్రసాద్, నెర్సుల ఉప్పలయ్య, పాండవుల నాగేశ్వరరావు, సోమపొంగు రాము, భాష బోయిన శ్రీను, నేరుసు వెంకటేషు, పి ముత్తయ్య, కే వెంకన్న, పచ్చిపాల లింగస్వామి, తురక వెంకన్న, కొమ్ము వీరస్వామి, కొమ్ము వెంకన్న, బచ్చలకూరి రాములు పాల్గొన్నారు.

# మీరు చేసిన దోపిడి పనులే అందరూ చేస్తారనుకోవడం అవివేకం

**మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి**

**మంథని** : గతంలో బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన దోపిడీల పనులే ప్రస్తుతం శ్రీధర్ బాబు హయాంలో కొనసాగిస్తున్నారని అనుకోవడం పూర్తిగా వారి అవివేకానికి నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి మున్సిపల్ పాలక మండలి సభ్యులతో కలసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధుకర్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆయన సోదరులు శ్రీనుబాబు పై మరియు మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి పై చేసిన ఆరోపణలను మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులకు తాము తమ నాయకులు ఎవరు అడ్డుపడరని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి పుట్ట మధు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంథని నుండి గెలిచిన వ్యక్తి శ్రీధర్ బాబు ఒక్కరే అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబా టులో ఉండాలని ఉద్దేశంతో మంథని ప్రాంత ప్రజలకు ఎట్లాంటి అసౌకర్యాలను కలిగిన తన సోదరుడు శీను బాబు ద్వారా నిత్యం అందుబాటులో ఇద్దరు నాయకులు సేవ చేస్తున్నారని అటువంటి ప్రజా సేవ చేసే నాయకులపై విమర్శలు చేస్తే రాజకీయ పుట్టుగతూలు ఉండవనీ హెచ్చరించారు. తాము స్థానికులం కాదంటూ చేసిన ఆరోపణలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నామని తాము పుట్టి పెరిగిన ప్రాంతం చదువుకున్న ప్రాంతం సైతం మంథని అని మా యొక్క స్థానికత విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే పుట్ట మధు వారి సతీమణి పుట్ట శైలజని అడిగి తెలుసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు అక్రమాలకు పాల్పడే చరిత్ర తమ నాయకులది తమ పార్టీ శ్రేణులది కాదని ఆ అలవాటు గతంలో ఉంది గనుక పచ్చకామర్ల వాళ్లకి లోకమంతా పచ్చగా కనబరిచినట్లు అగుపిస్తుందని ఇకనైనా ఇటువంటి చౌకబారు ఆరోపణలు మానుకొని తమ పనులు తాము చూసుకుంటే మంచిదని హితవు పలికారు. పుట్ట మధు ప్రజల్లో కనుమవుతున్న విషయాన్ని తెలుసుకొని నిత్యం వార్తల్లో కనబడాలని ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు. ఆరోపణలు చేయడం కాదు ఆధారాలతో బయటపెట్టాలని లేనిపక్షంలో ప్రజల నుంచి చీత్కారాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వి కే రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మా రమేష్, వేముల లక్ష్మి సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్‌కు మంగళం ?

-మొదటిపేజీ తరువాయి

ఒక్కో మండలంలో ఒక్కో పాఠశాలను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేసింది. రోజుకో రకం అల్పాహారం చొప్పున రుచికరమైన ఆహారం అందించడంతో విద్యార్థుల నుంచి, వారి తల్లిదండ్రుల నుంచి ఈ పథకాన్ని అనూహ్య స్పందన లభించింది. విశేష ఆదరణ పొందింది. కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఈ పథకానికి మంగళం పాడింది.

**వచ్చీరావడంతోనే అటకెక్కించింది..**

అప్పటి వరకూ ఆదరణ పొందిన ఈ పథకాన్ని కొత్త సర్కారు వచ్చీరాగానే అటకెక్కించింది. మండలానికి ఒకటి చొప్పున భద్రాద్రి జిల్లాలోని 23 మండలాల్లో కొనసాగిన ఈ పథకం.. కొత్త సర్కారు పట్టించుకోకపోవంతో మూలనపడింది. అయితే తరువాతైనా సర్కారు బిల్లులు చెల్లిస్తుందేమోననుకొని చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వంట కార్మికులు సొంత నగదుతో పథకాన్ని నడిపించారు. గత విద్యాసంవత్సరం ముగిసిన ఏప్రిల్ వరకూ దుకాణాల దగ్గర అప్పులు తెచ్చిమరీ విద్యార్థులకు అల్పాహారం అందించారు. కానీ వారి బిల్లుల బకాయిలపై ప్రభుత్వం నోరు మెదపలేదు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలో కొత్త ప్రభుత్వమేమీ ఆదేశాలు ఇవ్వకపోవడం, పథకాన్ని కొనసాగించకపోవడం వంటి కారణాలతో పథకం మొత్తానికి నిలిచిపోయింది. అయినప్పటికీ మరికొందరు ఉపాధ్యాయులు, ఇంకొంతమంది వంట కార్మికులు చొరవ చూపి కొన్ని రోజులపాటు ఉదయం వేళలో విద్యార్థులకు టిఫిన్ అందించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. బిల్లుల చెల్లింపు ప్రస్తావన లేదు. దీంతో వారు కూడా తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. దీంతో విద్యార్థుల ఆకలి పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. చాలామంది విద్యార్థులు ఇప్పటికీ ఖాళీ కడుపులతో పరుగుపరుగున పాఠశాలలకు వస్తున్నారు. ఉన్న పథకాన్ని విస్తరించాల్సిందిపోయి.. కొత్త సర్కారు వచ్చి మొత్తానికి ఎత్తేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.20 లక్షల బకాయిలు..**

కొత్త సర్కారు కొలువుదీరిన డిసెంబర్ నెల దగ్గర నుంచి గత విద్యాసంవత్సరం ముగిసిన ఏప్రిల్ నెల వరకూ సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకానికి పైసా విదిల్చలేదు రేవంత్‌రెడ్డి సర్కారు. దీంతో విద్యార్థులకు అల్పాహారం వండి అందించిన వర్కర్లకు ఇప్పటికీ బిల్లులు అందలేదు. భద్రాద్రి జిల్లాలో ఈ బిల్లుల బకాయి సుమారు రూ.20 లక్షలుగా ఉందని అధికారులు చెబుతున్నారు. అప్పటికే వారు కిరాణా దుకాణాల వద్ద అప్పులు తెచ్చి మరీ అల్పాహారం అందించడం, ఇన్నాళ్లు నగదు చెల్లించకపోవడంతో కిరాణా దుకాణాల యజమానులు వంట కార్మికులను ప్రశ్నిస్తుండడం, వారేమో ఉపాధ్యాయులను వేడుకుంటుండడం, వారేమో సమాధానాలు చెప్పలేకపోతుండడం వంటి ఘటనలు ఆయా పాఠశాలల వద్ద కన్పిస్తున్నాయి. అంతంత పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బకాయిలను చెల్లించలేని వంట కార్మికులు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. తమ పిల్లల నోటికాడి అల్పాహారాన్ని ఆపివేశారంటూ విద్యార్థుల తల్లిదండ్రులేమో నిట్టూర్చుతున్నారు.

## అధిష్టానం చేతుల్లో మంత్రివర్గ విస్తరణ

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**యాదాద్రి** : మంత్రివర్గ విస్తరణ అధిష్టానం చూసుకుంటుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కమిట్మెంట్ ఉన్న నాయకులకు మంత్రివర్గ విస్తరణలో చోటు ఉంటుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడింది. తెలంగాణలోనే మొట్టమొదటి శ్రీ మహావిష్ణువు ఆలయాన్ని తొలి ఏకాదశి పర్వదినాన దర్శించుకోవడం ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ప్రజలు సమస్యలు పరిష్కరించడానికి అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఈ ప్రాంత ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు..